వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 07 ఫిబ్రవరి 2026

మధ్యాహ్న భోజనంలో రాజీపాడేదే లేదు...

వేంపల్లె ఫిబ్రవరి 06 (ప్రభాత వార్త)

ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులతో ముచ్చటించి వారి స్థితిగతులను మరియు హాస్టల్లో వారికి కల్పిస్తున్న వసతులను ఆడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు చక్కగా ఉపయోగించుకొని భావి భారత పౌరులుగా ఎదిగి దేశ సేవ చేయాలని, అలాగే ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకట రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి,రవివర్మ, కిరణ్, నాగార్జున మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పొంగళ్ళు తెచ్చాము చల్లంగ దీవించమ్మా...!

చౌడేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పొంగళ్ళు తెచ్చాము ఆరగించి చల్లంగా దీవించమ్మా...అంటూ భక్తులు మోకరిల్లి ముడుపులు చెల్లించారు. మండలంలోని ఆమినిగుంట పంచాయతీ బూరగపల్లిలో పశువుల పండుగ, గంగజాతర్లను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గ్రామ దేవతలకు విశేషాభిషేకాలు, అలంకరణలు గావించారు. మహిళలందరూ తెల్లవారు జామునుంచి పిండిదీపాలతో దేవతామూర్తులను ఆరాధించారు. వారందరూ నడివీధి గంగమ్మ చుట్టూ కూర్చొని పొంగళ్ళను సమరించారు. రెండు రోజులపాటు గ్రామస్తులతోపాటు చుట్టుపక్కలవారు సాంప్రదాయ పూజల్లో పాల్గొన్నారు.

దీపారాధన చేస్తున్న మహిళలు

వైఎస్ఆర్ జిల్లాను వ్యర్థ రహితంగా మార్చడమే లక్ష్యం..

కడప, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

కడప జిల్లాను అన్ని ప్రామాణికల్లో వ్యర్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లాలోని అన్ని పురపాలక యాజమాన్యాలు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు సాలీడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డేటా వెరిఫికేషన్ నిర్వహణపై.. మిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో ఉత్పన్నమయ్యే ఘన, ద్రవ వ్యర్థ పదార్థాలను వెస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా పర్యావరణానికి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, హాని లేకుండా నిర్వహిస్తున్నారా లేదా అన్న అంశంపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో చర్చించడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు పట్టణాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాల సేకరణ, డంపింగ్ యార్డులకు తరలించడం, సెగ్రిగేషన్ చేయడం వంటి ప్రక్రియల నిర్వాహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నుండి వ్యర్థాల సేకరణ, వాటి విభజనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్త ప్రాసెసింగ్ మరియు పారవేయడం, బల్క్ వేస్ట్ జనరేటర్ల నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు.ఎప్పటి నుండో పేరుకుపోయిన వ్యర్థాల బయోమైనింగ్ చేయడం, లీళినీల స్థాపన వాటి పనితీరు పిడబ్ల్యూఎమ్ మరియు సిడి వ్యర్థ నియమాల అమలు, STP /FSTPల స్థితి, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, అవగాహన కార్యకలాపాలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ఆయా పట్టణ పురపాలక అధికారులతో సమీక్షించారు. అందులో భాగంగా వేస్ట్ మేనేజ్మెంట్ లో మూడు ప్రధాన ప్రామాణికాలను పరిగణలోకి తీసుకొని స్వచ్ఛత రేటింగ్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ కన్వీనర్ కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, మెంబర్లు పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అనిల్ కుమార్, ఎన్వీరాన్మెంట్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, పర్యవరణ ఇంజనీర్లు శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవ

పత్రికల పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి

రాయచోటి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవ పత్రికల పోస్టర్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డివి రమణారెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయన ఈ సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవము లను రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ఈనెల 13వ తేదీ నుంచి ఈనెల 23వ తేదీ వరకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవములు నిర్వహించ బడునని, ఈ బ్రహ్మోత్సవములకు అందరూ ఆహ్వానితులేనని ఒక ప్రకటనలో ఆలయ ఈవో రమణారెడ్డి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్, పాలకమండలి సభ్యులు మరియు ఆలయ అర్చకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి అటు కేసి కెనాల్

రక్షణ గోడ కల్పించరా...!

మైదుకూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు పట్టణ బస్టాండ్ శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్, నంద్యాల మరియు కర్నూలు, హైదరాబాద్ రహదారి లో కేసీ కెనాల్ కాలువ నీరు పారుతూ ఉంటుంది ప్రధాన రహదారిపై స్థానికులు, వాహనాలు, పాదకరక్షకులు తిరుగుతూ ప్రయాణం చేస్తూ ఉంటారు. అంతేకాదండోయ్ నంద్యాల రోడ్డు శనివారం రోజు రాయలసీమలోనే పెద్ద ఎత్తున ఇక్కడ సొంత జరుగుతుంది. పెద్ద ఎత్తున వాహనాలు జంతువులు జిల్లాలనుండి రాష్ట్రాల నుండి వ్యాపారస్తులు రావడం జరుగుతుంది. ప్రధాన రహదారిలో కాలువ దగ్గర్లో వైన్ షాప్ కూడా ఇక్కడే ఉండడంతో ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు చొరవ తీసుకొని ప్రధాన రహదారి కేసీ కెనాల్ బ్రిడ్జి పైన రక్షణ గోడ నిర్మించి ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. ఇదే రహదారిలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా నాయకులు, తిరుగుతూ చూస్తున్న గత కొన్ని రోజులుగా చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వాలు మారిన ప్రజల కోసం రక్షణ కూడా నిర్మించడానికి చర్యలు చేపట్టకపోవడం ప్రజల్లో చర్చనియాసమైంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో నాయకులు చొరవ తీసుకొని రక్షణ కూడా నిర్మించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

క్యూఆర్ కోడ్ ద్వారా భూ వివరాలను తెలుసుకోవచ్చు

లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 06: ప్రభాతవార్త



పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

పట్టాదారు పాసుపస్తకాలు క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని భూ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల గ్రామం వెంకటరాజుగారిపల్లెలో నిర్వహించబడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామసభల్లో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రీ సర్వే కార్యక్రమంలో అధునాత సాంకేతికత ద్వారా భూ సమస్యలను, వివాదాలను పరిష్కరించగలుగుతున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీసర్వేలో సెంటీమీటర్ కూడా తేడాలేకుండా చేపట్టడం జరుగుతుందన్నారు. రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను కూడా స్పష్టంగా గుర్తించగలుగుతున్నామన్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో పట్టాదారు పాసుపుస్తకాల విషయంపై పలు విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఆదార్ నెంబర్ సరగ్గా ఉందాలే దాను గురించి తెలుసుకొన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఆధార్ నెంబర్, ఫోన్‌నెంబర్‌లో ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ విఆర్ఓ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అండదండగా ఉంటాం

అసెంబ్లీ ఇంచార్జీ జగన్మోహన్ రాజు

రాజంపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

నియోజవర్గంలోని పార్టీ నాయకులకు, పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ ఎప్పుడు అండదండగా ఉంటామని అసెంబ్లీ జగన్ మోహన్ రాజు భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణుల కష్టసుఖాలలో పాలు పంచుకుంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పార్టీ నాయకుల నుంచి అర్జీలను చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. వారి సమస్యలపై నేరుగా స్పందించారు. అలాగే పార్టీ శ్రేణులు కూడా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినిపై లైంగిక దాడికి యత్నం

మదనపల్లి డీఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

మదనపల్లె క్రైమ్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళు పంచాయతీ పరిధిలోని తుమ్మచెట్లపల్లిలో దారుణం చోటుచేసుకుంది. డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థినిపై పక్కింట్లో ఇంటిలో నివాసం ఉంటున్న వృద్ధుడు లైంగిక దాడికి ఒడిగట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు శుక్రవారం మదనపల్లి డీఎస్పీని కలిసి తనపై జరిగిన అఘాయిత్యంపై ఫిర్యాదు చేసింది. తుమ్మచెట్లపల్లికి చెందిన బుర్సు రమణ కుమార్తె ప్రస్తుతం కాలేజీలో డిగ్రీ చదువుతోంది. వీరి పక్కింట్లో నివాసం ఉంటున్న పి. సురేంద్ర (60) గతంలో కూడా ఆమెపై లైంగిక దాడికి పాల్పడగా, ఆ కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉంది. అయినప్పటికీ నిందితుడు తన ప్రవర్తన మార్చుకోకుండా, గురువారం సాయంత్రం బాధితురాలు స్నానానికి వెళ్లిన సమయంలో బలవంతంగా లోపలికి ప్రవేశించి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో ఆమె సోదరుడు అక్కడికి చేరుకొని ఆమెను రక్షించాడు. నిందితుడు ప్రతిరోజూ అసభ్య పదజాలంతో దూషిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వేధింపుల కారణంగా తాను మానసిక కృంగుబాటుకు లోనై చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నానని కన్నీటిపర్యంతమైంది. నాకు ప్రాణహాని ఉందని పోలీసులే నాకు న్యాయం చేయాలి అని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

ఆర్టిఫిషియల్ రంగంలో యోలో మోడల్ కీలక పాత్ర

కురబలకోట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కురబలకోట మండలం అంగళ్ళు కు సమీపంలోన (మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు ఐ ఈ ఐ వారి ఆధ్వర్యంలో"యోలో మోడల్ ద్వారా ఆబ్జెక్ట్ డిటెక్షన్" అనే అంశంపై శుక్రవారం ఒక రోజు హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై, ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినోద్ కె పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యోలో (కేవలం ఒక్కసారి మాత్రమే విశ్లేషించడం) మోడల్ ద్వారా చిత్రాలు, వీడియోల్లో వస్తువులను ఒక్కసారి విశ్లేషణతో వేగంగా, ఖచ్చితంగా గుర్తించే విధానాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. గత కొన్నేళ్లుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో యోలో మోడల్ కీలక పాత్ర పోషిస్తోందని, లైవ్ సెక్యూరిటీ కెమెరాలు, స్వయంచాలక వాహనాలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి అనేక రంగాల్లో ఇది విస్తృతంగా ఉపయోగించబడుతోందని తెలిపారు. అలాగే వస్తువుల స్థానాన్ని బౌండింగ్ బాక్సుల రూపంలో చూపించే ప్రత్యేకత గురించి వివరించారు. పరిశ్రమల్లో నాణ్యత పరిశీలన నుంచి వైద్య రంగంలో ఎక్స్‌రే విశ్లేషణ వరకు యోలో వినియోగం పెరుగుతోందని అన్నారు. చిన్న ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్స్ చేయడం ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు సిద్ధమై ఉద్యోగ నియా మకాలలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ, కోఆర్డినేటర్ పి.ఉదయ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బద్వేల్ - సిద్ధవటం ప్రధాన రహదారిపై

ప్రమాదకరంగా మారిన మోరి

బద్వేల్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



బద్వేల్ నుంచి సిద్ధవటం వెళ్లే ప్రధాన రహదారిలోని బయనపల్లి సమీపంలో ఉన్న మోరి తీవ్రంగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఈ మోరి వద్ద వాహనాలు వెళ్లి రావడంలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో ఏ క్షణంలోనైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మోరి ప్రజలకు తీవ్ర ప్రమాదంగా మారిందని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని వాహనదారులు చెబుతున్నారు. మోరి పక్కనే ఆంజనేయులు స్వామి ఆలయం ఉండటంతో భక్తులు, పాదచారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుండటం వల్ల ప్రమాద ముప్పు మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఈ రహదారికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి, మోరి పరిస్థితిపై సర్వే నిర్వహించి, ప్రమాదాలు జరగకుండా తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరిగేలోపే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి

కడప, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ షెల్కే నవికేత్ విశ్వనాథ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీలతో కలిసి దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లెలోని భైరవేశ్వరస్వామి ఆలయం, పులివెందుల మండలం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం, విఎన్‌పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షి హ్రితేశ్వర స్వామి దేవాలయం మొదలయిన 16 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రం లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ షెల్కే నవికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు సంబందించి జిల్లా కలెక్టర్.. ఎస్పీ, సంబందిత అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు,సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాములూరులో మహిళల భద్రతపై

అవగాహన కార్యక్రమం

వేంపల్లె ఫిబ్రవరి 06 (ప్రభాత వార్త)

వేంపల్లె మండలంలోని పాములూరు గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించినట్లు వేంపల్లి సిఐ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులపై చట్టపరమైన చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు ఫోన్ చేయాలని, పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందని సిఐ వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించేలా అవుతుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

అంగరంగ వైభవంగా శ్రీ రంగని కళ్యాణం

పులివెందుల,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామివారి కళ్యాణం శుక్రవారం స్థానిక పూలంగల్ల సర్కిల్ వద్ద ఉన్న కళ్యాణ మండపం వద్ద అంగ రంగ వైభవంగా నిర్వహించారు. చల్లా వంశీయుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు కృష్ణరాజేశ శర్మ అర్చక బృందం నేతృత్వంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన స్వామివారి కల్యాణానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి శ్రీ రంగనాథ స్వామి వారి భక్తులు కూడా ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాస్త్ర యుక్తంగా వేదమంత్రాలు సాక్షిగా శ్రీరంగనాథ ,శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల కళ్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా వంశీయులు చల్లా నారాయణస్వామి, చల్ల చంద్రశేఖర్ దంపతులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, శ్రీ రంగనాథ స్వామి మాజీ చైర్మన్ పబ్బతి నారాయణ, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, మాధవాచారి, మేడం దినేష్ కుమార్ , దశరథ రామిరెడ్డి,అల్లం రంగనాయకులు రాయల్, తగితంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పురవీధుల్లో ఊరేగిన కళ్యాణ రంగడు

పూలంగళ్ళ సర్కిల్లో నిర్వహించిన కళ్యాణ వేడుకలు అనంతరం శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల సమేతంగా పులివెందుల పురవీధుల్లో సాయంత్రం వేళ స్వామివారు ఊరేగారు. శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాలను అమర్చిన వాహనంలో స్వామివారు పర్యటించారు. ఈ వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించారు.

గజవాహనంపై రాత్రి పర్యటించిన శ్రీరంగడు

శ్రీ రంగనాథ స్వామి తన దేవేరులతో కలిసి రాత్రి గజవాహనంపై మళ్ళీ మరోసారి పురవీధుల్లో పర్యటించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ గజవాహనంపై స్వామివారు ఊరేగారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

జాతీయగ్రామీణ ఉఫాదీ హమీ చట్టాన్ని కోనసాగించాలి

పులివెందుల , ఫిబ్రవరి 6, ప్రభాత వార్త :

విబిజీరామ్‌జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మాగాందీ జాతీయగ్రామీణ ఉఫాదీ హమీ చట్టాన్ని కోనసాగించాలి అని ఉపాధి హామీ పథకంలో యంత్రాలను కాంట్రాక్టర్ లను అవినీతిని నిషేధించాలి అని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు అన్నారు. భారవిబిజీరామ్‌జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాందీ జాతీయగ్రామీణ ఉఫాదీ హమీ చట్టాన్ని కోనసాగించాలి అని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు ప్రజా ఆందోళనలో కార్యక్రమాల్లో భాగంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు పులివెందులలోని స్థానిక ఆర్‌అండ్‌బి ఆవరణంలో కరపత్రాలు విడుదల చేసి ఉఫాధీహమీ పథకం పై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ రేపు 9 వ తారీకు పెద్ద ఎత్తున ఆందోళన అందులో భాగంగా ఏపీఓఆఫీసుల ముందు ధర్నాల కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవుల జీవనముకు ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీగ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసి విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగినది దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం ఎందుకనగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40!! నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైనది దానివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుంది గతంలో కూలీలకు గడార్లు, గంపలు, పారలు, తార్పాలిన్లు మెడికల్ కిట్లు, అందించేవారు ఈ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవన్నీ అటకెక్కినాయి ఈ ప్రభుత్వముఈ పథకాన్ని తీసేయాలని కంకణం కట్టుకొని ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పేదలనోట్లోమట్టికొడుతూ వస్తున్నది దీని వలన పేదల పైన క్రూరదాడి చేయడమే మోడీ ప్రభుత్వఎజెండా ఇప్పటికైనా కనువిప్పు కలిగి గతంలో వచ్చే నిధులు శాతాన్ని తగ్గించకుండా యధావిదంగా కొనసాగించాలి 200 రోజులు పని దినాన్ని పెంచాలి, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని అనేక డిమాండ్లపైన ఈనెల9వ తారీఖునజరిగే ఏపీవో కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని ఉపాధి శ్రామికులంతా కదలి రావాలనిపిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కృష్ణ బ్రహ్మం, వీరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

బిసి సింహగర్జన సభను జయప్రదం చేయండి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

విజయవాడలో ఈనెల 22న నిర్వహించనున్న బిసి సింహగర్జన సభను జయప్రదం చేయాలని బీసి వై నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బీసివై పార్టీ అధినేత బోడెం రామచంద్ర యాదవ్ ఆదేశాలతో ఆ పార్టీ నాయకులు బీసీ సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ నెల 22న విజయవాడలో బీసీ హక్కుల సాధనకు బీసి సింహగర్జన మహాసభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలు వేలాదిగా తరలివచ్చి, బీసీల ఐక్యతను చాటుతూ సభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసి సిహగర్జన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చనకంటి సాంబమూర్తి , సోషల్ మీడియా కోకోఆర్డినేటర్ గిరిబాబు, నరావుల మణిశంకర్, పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి హరిబాబు యాదవ్, వెంకటేష్, శంకర, గణేష్, భరత్, రెడ్డప్ప, నారాయణ నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం అర్జున్ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర కోశాధికారి టి.పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పి రమణప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విశ్వనాథ నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీ రమణ, జాయింట్ సెక్రెటరీగా కాళీ వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా నరహరి, ప్రతాప్ నాయక్, భాస్కర్, అయ్యాస్ అహ్మద్, జి.నాగరాజు, యస్.ఎ.ఫాతిమా, కార్యదర్శులుగా ఎన్.హరిబాబు,ఎమ్.జయరామ్, ఎ.కళ్యాణి, రెడ్డెప్ప, యం.కామేశ్వరి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

అమానవీయ ఘటనలపై బహుజన యువసేన ఆగ్రహం

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకుల పట్ల సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు అత్యంత అమానవీయంగా ఉందని, దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి సిబ్బంది తీరుపై ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో విధులు నిర్వహించే హెడ్ నర్సులు, ఇతర సిబ్బంది అర్ధరాత్రి సమయంలో మానవత్వం మర్చిపోయి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాత్రి 11 గంటల సమయంలో మహిళలు, వృద్ధులు అని చూడకుండా రోగుల సహాయకులను బలవంతంగా వార్డుల నుండి బయటకు గెంటివేయడం దారుణమన్నారు. బయట చలిలో వణుకుతూ చిన్న పిల్లలతో సహా రోగుల బంధువులు వరండాల్లో గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గుచేటన్నారు. దీనిపై గతంలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు రాలేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు ధ్వజమెత్తారు.

మన్నూరు అర్బన్ హెల్త్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ

రాజంపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

కడప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మన్నూరు అర్బన్ హెల్త్ క్లినిక్ ని శుక్రవారం ఆకస్మికముగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పనితీరు, ఒపీ,ఐపీ గురించి డాక్టర్స్ ను అడిగి తెలుసుకొన్నారు, సిబ్బంది సకాలము లో డ్యూటీ లకు హాజరు కావాలని ఆదేశించారు. ప్రజలకు మంచి వైద్యము అందించాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు గ్రామాల లో హై రిస్క్ గర్భవతులను గుర్తించి హాస్పిటల్‌లో చూపించి ,గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమం ను పాటించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సౌజన్య డాక్టర్ వికాస్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, సబ్ యూనిట్ ఆఫీసర్ యస్. యస్. దాస్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘం బడ్జెట్ సాధారణ సమావేశం

మైదుకూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు బడ్జెట్ మరియు సాధారణ సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు చైర్మన్, మైదుకూరు శాసనసభ్యుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తెలియజేశారు.

మూష్టూరులో యూరియా పంపిణీ

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు, కొండయ్యగారిపల్లెలో శుక్రవారం 420బస్తాలు యూరియాను పంపిణీ చేసినట్లు అగ్రికల్చర్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని ప్రతి రైతు యూరియాను సకాలంలో తీసుకొని వెళ్లి పంటలకు వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పూడిక తొలగించిన మండల అధ్యక్షుడు

సుండుపల్లె, ఫిబ్రవరి 06,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించిన మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు సుండుపల్లి రాయవరం ప్రధాన రహదారి వెంబడి డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన పూడికను మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు స్వయంగా తొలగింపజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.డ్రైనేజీ కాలువల్లో పూడిక పేరుకుపోవడం వల్ల గతంలో వర్షపు నీరు రహదారిపైకి వచ్చి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. దీనిని గమనించిన మండల అధ్యక్షులు వెంటనే స్పందించి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం అని తెలిపారు.

నేడు సదుం మండల సర్వసభ సమావేశం

సదుం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సదుం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రాధా రాణి శుక్రవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఇంత వరకు జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులపై పూర్తి నివేదికలలతో మండల స్థాయి అధికారులు అందరూ సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు. సర్పంచులు అందరికీ ఐదు సంవత్సరాలు గడువు పూర్తి కావడంతో ఇదే చివరి సమావేశం అని అందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

ఒత్తిడితో హెడ్‌మాస్టర్ ఆత్మహత్య ప్రయత్నం

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

అధికారుల ఒత్తిడి తట్టుకోలేక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ హెడ్ మాస్టర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటనతో ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన నెలకొంది. కడప నగరం, మున్సిపల్ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమీమా సుందరం నిరంతర ఒత్తిడి, పనిభారం, మరియు వివిధ పరిపాలనా ఆదేశాల కారణంగా తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని సహచర ఉపాధ్యాయులు తెలిపారు. ఈ నేపథ్యంలో, సదరు మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించగా, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మరియు స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు పాఠశాల సిబ్బందిపై అనవసర ఒత్తిడిని తగ్గించాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై స్పందించిన విద్యార్థి సంఘాలు ప్రధానోపాధ్యాయులు ఆత్మహత్యాయత్నం కు కారకులైన డీఈఓ డిప్యూటీ డిప్యూటీ డిఈఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇక ఈ ఘటనపై సంబంధిత అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

షర్మిల వ్యాఖ్యలు అవగాహనా రహితం

పుంగనూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ వై ఎస్ షర్మిల పట్టణంలో పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు ప్రధాని నరేంద్ర మోదీ పట్ల తీవ్రమైన వ్యాఖ్యల పై పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు షర్మిల వ్యాఖ్యలను ఖండించారు. ఉపాధి హామీకి కేవలం పేరు మాత్రమే మార్చారు కానీ పెద్ద మార్పులేమీ చేయలేదని తెలిపారు. ఎప్పటిలాగే ఉపాధిహామీ ద్వారా ప్రయోజనం పొందుతున్న పేద ప్రజలకు నష్టం వాటిల్లాదన్నారు. షర్మిల ప్రజలను మభ్యపెట్టి ఉనికి లేని కాంగ్రెస్ పార్టీని మళ్ళీ జనాలకి గుర్తు చేసే ప్రయత్నం చేశార న్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ళు దేశాన్ని పాలించినా కూడా, ఈ పదేళ్ల బీజేపీ పాలనలో సాధించిన అభివృద్ధి కాంగ్రెస్ సాధించలేదని తెలిపారు. మోదీ పాలనలో భారతదేశం ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని తెలిపారు.వై ఎస్ షర్మిల బీజేపీ సాధించిన అభివృద్ధిని తెలుసుకోకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాల్ని మానుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని పై వై ఎస్ షర్మిల తాను చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమటం బాబు సీనియర్ నాయకులు అరవ పల్లి వెంకటరెడ్డి, టీవీఎస్ ప్రసాద్, ఉమ శంకర్, డాక్టర్ జగన్నాథం,విజయశంకర్,విజయభాస్కర్ రెడ్డి,దిలీప్, చిట్టెమ్మ, పురుషోత్తం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించండి.

మైదుకూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:

కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మరియు రైతులు చేయు వినతి ఏమనగా జిల్లాలో 110 టీఎంసీల నీటి నిల్వ సామర్థం చేయగల సాగునీటి ప్రాజెక్టులు, తెలుగు గంగ పరిధిలోని ఎస్ ఆర్ 1, ఎస్ ఆర్ 2 బ్రహ్మం సాగర్,మైలవరం, గండికోట, చిత్రావతి,వామికొండ, సర్వరాయ సాగర్ ప్రాజెక్టులు పూర్తయి గత 15,20 సంవత్సరాల నుండి ప్రాజెక్టులలో నీరు నింపుతూ ఉన్న ప్రాజెక్టుల నుండి ఆయకట్టు రైతులకు నీరు పారడం లేదు ప్రాజెక్టుల నుండి ఆయకట్టు రైతులకు వెళ్లే పంట, పిల్ల కాలవలు లేక పోవడం ప్రధాన కారణం. ఈ సంవత్సరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్లోనైనా కడప జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పంట, పిల్ల కాలువల పూర్తికి నిధులు కేటాయించి ఆయకట్టు రైతులకు నీరు అందే విధంగా చేయాలని రైతు సేవా సమితి రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, రైతులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపై వైసీపీ ఆరోపణలు అర్ధ రహితం..

వేంపల్లి: ఫిబ్రవరి 06 (ప్రభాత వార్త)

తిరుమల లడ్డు విషయంలో కృతిమ నెయ్యి వాడకం పై కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు నిబంధనలు మార్చామని వైసీపీ నేతలు చెప్పడం దారుణమైన విషయం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు సూగురు రఘునాథరావు, పీవీయెస్ వి. ప్రసాదరావు లు విమర్శించారు. రాష్ట్రములో పాడి పరిశ్రమ పెంచాలనే ఉద్దేశ్యంతో పాల నుండి వచ్చే నెయ్యి లడ్డు తయారికి ఉపయోగ పడుతుందనే ఉద్దేశ్యంతో సూచనలు చేసారు తప్ప పాలు లేకుండా నెయ్యి తయారు చేయమని ఎక్కడ సూచించలేదని విమర్శించారు. కేవలం టీటీడీ నిధులు స్వాహా చేయాలనే ఉద్దేశ్యంతో నిబంధనలు సడలించి ఇప్పుడు నెపం కేంద్ర ప్రభుత్వం పై వేయడానికి బీజేపీని లాగు తున్నారని విమర్శించారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి ద్రోహం చేయడం పాలక మండలికి చెల్లిందని అన్నారు. కేవలం 235కోట్లు కొల్ల గొట్టడానికి అప్పటి పాలకమండలి తీవ్రమైన తప్పిదాలు చేసారని ఆరోపించారు.ఎన్ డి డి బి ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు కూడా కలిసిందని పేర్కొనడం జరిగింది. తప్ప ఎవరి సొంత అభిప్రాయం కాదని తెలిపారు. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ నేరస్థులను పూర్తిగా బయట పెట్టక పోవడంతో ఇన్ని విమర్శలకు అవకాశం ఏర్పడిందని అన్నారు. సిట్ కేవలం తప్పులు చూపుతూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి అని పేర్కొనడం జరిగింది తప్ప ఎవరి ఆదేశాలు ప్రకారం జరిగింది చెప్పక పోవడం తో సమస్య ఏర్పడింది అని చెప్పారు. బోర్డులో నిబంధనలు మార్చి తప్పుకు అవకాశం ఇచ్చింది చైర్మన్ కాదా అని ప్రశ్నించారు. పూర్తి స్థాయి విచారణ జరిపి స్వామి కి ద్రోహం చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసిన వ్యక్తులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు

వేంపల్లి ఎస్సైని కలిసిన జనసేన పార్టీనాయకులు

వేంపల్లి, ఫిబ్రవరి:06(ప్రభాత వార్త)

మండలంలోని వేంపల్లి పోలీస్ స్టేషన్లో కొత్త ఎస్ఐ తాహీర్ హుస్సేన్ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన జనసేన పార్టీ పులివెందుల సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్. అనంతరము స్థానిక పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను ఎస్ఐ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు కే పి.వెంకటరమణ మరియు నాగ మల్లికార్జున పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి శిక్షణా తరగతులు.

పులివెందుల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు స్పష్టమైన రాజకీయ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో మరింత చురుకైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పార్టీ–ప్రభుత్వాల మధ్య వారధిగా కార్యకర్తలు వ్యవహరిస్తూ ప్రజలకు చేరువగా ఉండాలని అన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని స్పష్టం చేశారు. ఈ శిక్షణా తరగతులు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే కాకుండా, రాబోయే రాజకీయ పోరాటాలకు దృఢమైన పునాది వేస్తాయని భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పులివెందుల ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

పేద ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 56 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం 32 లక్షల 86 వేల 873 రూపాయల విలువైన చెక్కులను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకుని, మెరుగైన వైద్యం కోసం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ దరఖాస్తులపై త్వరగా స్పందించి చెక్కులు మంజూరు చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పిసిఓఎస్ తగ్గాలంటే..



పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఓఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్లు చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

శశాంకాసనం ... ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ శకాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెముక

కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంద ఉండదు.

అమ్మాయి తలలో పేలా?

చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా

గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 06 ప్రభాత వార్త

18,19వ తేదీలలో అనంతపురం గ్రామంలో జరగబోవు గంగమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గంగమ్మ దేవాలయంలో ఎలక్ట్రికల్, త్రాగునీరు సమస్యలు, ఆర్టీసీ బస్సుల పార్కింగ్, ప్రాథమిక ఆరోగ్య శిబిరం, విద్యుత్ అలంకరణ, వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గంగమ్మ జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ప్రాంగణం ఎక్కడే గాని ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతరలోని మంచినీటి పథకం బోర్లు మోటార్లు చెడిపోకుండా చూడాలన్నారు. ఉచితంగా ట్యాంకర్ ద్వారా నీరు దాతలు సహకరించాలన్నారు. జాతరలోకి వచ్చే వ్యాపార బండ్లకు వాహనాలకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా టోల్గేట్ చెల్లిస్తామని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతరలోకి రాబోయే చిరు వ్యాపారస్తులు బండ్లకు గతంలో అధిక సంఖ్యలో వసూలు చేస్తున్నారని దీనికి తోడుగా తమ ట్రస్టు ద్వారా ఆలయానికి 8 నుంచి 10 లక్షలు ట్రస్టు చెల్లిస్తుందన్నారు. అంతేకాకుండా బండలాగు పోటీలలో మొదటి బహుమతి లక్ష 16 రూపాయలు ప్రథమ

బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆది మూలం రామచంద్ర, తహసిల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడీవో రెడ్డయ్య, సిఐ కృష్ణంరాజు నాయక్, ఆలయ ఈవో శ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీఎల్ అధికారి విశ్వనాథ్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, టిడిపి నాయకులు చెన్నకృష్ణారెడ్డి, రాజంపేట పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు రమ్య, ఆర్టీసీ డిఎం, డాక్టర్ రియాజ్ రిజ్వాన్, పంచాయతి సెక్రటరీ వెంకటయ్య, వీఆర్వో, ఆలయ పూజారులు ఆదిమూలం వంశీయులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు విద్యాంజలిపై అవగాహన

ముద్దనూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడం కొరకు విద్యాంజలి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం పై శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ నిర్వహించినట్లు ఎంఈఓలు అన్నయ్య, నాగేశ్వర్ నాయక్ తెలిపారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా పాఠశాలలో పూర్వ విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సేవకులు ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కొరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల ను విద్యాంజలి పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని మీ పాఠశాలకు కావలసిన మౌలిక వసుతులను గుర్తించి విద్యాంజలి పోర్టల్ నందు నమోదు చేసినట్లయితే విద్యాంజలి పోర్టల్ నందు మెంటారుగా ఉన్నటువంటిపారిశ్రమికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, పాఠశాలల పూర్వ విద్యార్థులు సమాజ సేవకులు, గ్రామ ప్రజలు సహకరించి పాఠశాలల అభివృద్ధికి తొడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ రామ కేశవ, సిఆర్పిలు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

సోమల ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మి దేవి అన్నారు. మేజర్ పంచాయితీ అయిన కందూరులో శుక్రవారం ఆమె పర్యటించి పన్నులు చెల్లించాలంటూ ప్రజలను కోరారు. పారిశుద్య పనులు ముమ్మరం చేయాలని గ్రామ కార్యదర్శి జయశంకర్‌ను కోరారు. మంచినీటి సరఫరా పనితీరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ గణేష్ బిల్ కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయలోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

పీలేరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పీలేరు 11 అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక కోర్టు నందు న్యాయమూర్తి న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మార్చి 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులతో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, ముఖ్యంగా న్యాయవాదులు తమ వంతు సహకారం అంది ఇవ్వాలని కోరారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న కేసులపై దృష్టి పెట్టాలని, అలాగే మోటరు వాహన కేసులు, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, మొదలైన కేసులను రాజీ చేసుకోవడం రాజమార్గమని, ఆవేశాలతో వెళ్లి కేసులు పెట్టుకోవడం వల్ల కుటుంబ సమస్యలు ఎక్కువ అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. రవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి యావుద్దీన్ షేక్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బీసీ పురుషోత్తం రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆర్. చంద్రశేఖర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడున్ని సస్పెండ్ చేయాలి

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

విద్యార్థినులను లైంగికంగా, శారీరిక వేధింపులకు గురిచేస్తున్న గుర్రంకొండ మండలం, తరిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడుపై విచారణ జరిపి, సస్పెండ్ చేయాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యంకి విన్నవించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ సాయిహితేష్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే మైనర్ అమ్మాయిల పట్ల ఉపాధ్యాయుడు చాలా రోజులగా అసభ్యంగా ప్రవర్తిస్తూ, ఈ విషయం ఎవరికి చెప్పకూడదని బెదిరిస్తున్నారన్నారు. అయితే ఈ విషయం బయటకు రాకుండా కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్, భాగ్ కన్వీనర్ సాయిప్రకాష్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు నవీన్, సంయుక్త కార్యదర్శులు హేమంత్, వెంకటరమణ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నానో ఎరువుల ద్వారా అధిక దిగుబడులు

జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

వ్యవసాయ సాగులో నానో ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులు వస్తున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ శాఖ, ఇస్కో సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఎరువుల, పురుగుల మందుల వ్యాపారులరు నానో ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పలు పంటల్లో నిర్వహించిన క్షేత్ర పరీక్షల ఫలితాల ఆధారంగా నానో ఎరువులు మంచి దిగుబడి ఇస్తున్నాయని తెలిపారు. నానో ఎరువుల వాడకం వల్ల పంట నాణ్యత పెరుగుతుందన్నారు. రసాయన ఎకువులు వినియోగం తగ్గించడం వలన ప్రభుత్వంపైన ఎటా పడుతున్న సబ్సిడీ భారం తగ్గుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ విచిక్షిణరహితంగా వాడుతున్న ఎరువుల కారణంగా నేలకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. ప్రత్యామ్నాయమైన ఎరువులైన నానో ఎరువులు, జీవ ఎరువుల వాడకం పై రైతులు అవగాహన పొందాలన్నారు. అనంతరం ఇస్కో రాష్ట్ర అధికారి రాజు మాట్లాడుతూ భూసంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నానో టెక్నాలజీ ద్వారా తయారైన నానో యూరియా పట్ల రైతులకు అవగాహన కల్పించారు.

శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు

సిద్ధవటం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ఉదయాన్నే పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పలు గ్రామాల మహిళా భక్తులు పాల్గొన్నారు.

పట్టాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :

భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధిపతి పట్టాభిషేకం ఆహ్వాన పత్రికను మఠం కార్యాలయంలో మేనేజర్ ఈశ్వరయ్య చారి చేతుల మీదుగా మఠాధిపతి సోదరులు వీరంభట్లయ్య స్వామి దత్తాత్రేయ స్వామి బావమరిది పిపిఎన్ ప్రసాద్ సమక్షంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసి మొదటి పత్రికను మఠం ఆలయ ప్రధాన అర్చకులు వీరబ్రహ్మాచార్యులు గారికి అటు పిమ్మట శ్రీ ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారికి అందజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు శిష్యులు గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు ఆత్మీయులు అందరూ పట్టాభిషేక కార్యక్రమ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ పట్టాభిషేక మహోత్సవానికి అందరూ ఆహ్వానితులని వెల్లడించారు.

పురాతన నాగదేవతల ఆలయానికి భూమి పూజ

పుంగనూరు రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

పట్టణంలోని పుణ్యమ్మ ఆలయం సమీపంలో ఉన్న పురాతన నాగదేవతల ఆలయానికి శుక్రవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన నాగదేవతల ప్రతిష్టలను గతంలో రోడ్డు విస్తరణ కారణంగా తొలగించాల్సి వచ్చిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల కోరిక మేరకు నాగదేవతలను మళ్లీ ప్రతిష్టించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో శుక్రవారం శుభముహూర్తంలో వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించామని వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, పగడాల పృథ్విధర్, టి.పి.ఎస్. నాగరాజా, దేవరాజు మాచర్ల రెడ్డెప్ప పలువురు ఊరి పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ గాయపడిన సంఘటన శుక్రవారం మదనపల్లె పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా, లింగాల గ్రామానికి చెందిన టి.రాజ మదనపల్లె నుంచి బొలేరొ లో కడపకు బయల్దేరాడు. మార్గమధ్యం లోని బసినికొండ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు 108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

కడప మున్సిపల్ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమీమా సుందరం ఆత్మహత్యాయత్నానికి కారణమైన డీఈఓ, డివైఈఓలను చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ (పి.ఎస్.యూ) రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు డిమాండ్ చేశారు. మున్సిపల్ హైస్కూల్ (మెయిన్) నందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న జమీమా సుందరం అధికారుల వేధింపులు, పని ఒత్తిడి తట్టుకోలేక తమ నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. తీవ్ర పని భారం అధికారుల వత్తిడితో మానసికంగా వేదనకు గురై తన ఆత్మహత్యకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారి కారణం అని చెప్పి వాయిస్ మెసేజ్ పెట్టి ఈరోజు తన నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించి జమీమా సుందరం ఆత్మహత్య యత్నంకు కారణం అయిన డిఇఓ, డిప్యుటీ డిఇఓలను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోత జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమలో విద్యార్థి సంఘాల నాయకులు రాజేంద్ర, గోపి పాల్గొన్నారు.

యూనివర్శిటిని ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలి

ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

నిరసన తెలుపుతున్న దృశ్యం

యూనివర్శిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కదిరిరోడ్డులో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సర్వేపల్లి నరసింహ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసిన రౌడీలను అరెస్టుచేసి వారిపై పీడియాక్టు, రౌడీషీట్ నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు డిఎండి యూనివర్శిటిల ఫీజుల దోపిడీని అరికట్టి పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అభ్యసించే విధంగా ఫీజులు ఉండాలన్నారు. యూనివర్శిటిలో గత మూడేళ్ళ నుంచి అక్రమంగా వసూలు చేసిన ఫీజులను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని, ఉన్నత విద్యామండలి ఇచ్చిన నివేధిక ప్రకారం యూనివర్శిటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటిల్లో బౌన్సర్లు సంస్కృతిని వ్యతిరేకించాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, నాయకులు దనూష్, యువరాజ్, సాయికుమార్, ప్రదీప్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిఐ

రామసముద్రం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మండలంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం మదనపల్లె రూరల్ సిఐ రవినాయక్ సందర్శించారు. ఈ సందరర్శనలో సిఐ పలు కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలన రక్షించుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే 1035లు జరిమానా విధిస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి రూ.25వేలు జరిమానా విధిస్తామన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా సందేహం వస్తే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. సిఐతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

పీలేరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

మొక్కలు పడుతున్న ప్రిన్సిపాల్

మొక్కలు నాటి పెంచినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ఇంటికో మొక్క నాటి పచ్చదనాన్ని పెంచాలని పీలేరు ఎంజెఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యా సంస్థల చైర్మన్ ఎం.పి. అవినాష్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పీలేరు ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణాన్ని గ్రీన్ క్యాంపస్ గా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎన్.వి. నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ నివాస ప్రాంతాల్లోనూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి, తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ సునీల్ కుమార్ రెడ్డి, ఎంజెఆర్ పాలిటెక్నిక్ విభాగం ప్రిన్సిపాల్ నరేష్, ఎంజెఆర్ ఐబిఎం ప్రిన్సిపల్ చంద్రశేఖర్, హెచ్ఓడి లు మల్లికార్జున రెడ్డి, రాజేంద్ర, నరేశ్, నరేంద్ర, బాలరాజు, శివకుమార్ రెడ్డి, ద్రాక్షాయణి, మనోహర్, ఇంచార్జి హెచ్ఓడి లు ప్రవీణ, స్వాతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రూ 26582 రికవరీ

చిన్నమండెం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని స్రీశక్తి భవన్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనుల 20 వ సామాజక తనిఖీ ఓపన్ పోరం జరిగింది. ఈ సందర్భంగా 13 గ్రామపంచాయితీలలో ఒక సంవత్సరం 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన రూ 143053275 పనులకు గాను సామాజిక తనిఖీ లో రూ 26582 అవినీతి జరిగిందని గుర్తించారు.ఆ మొత్తాన్ని అధికారులు రికవరీ చేయించారు. ఈ తనిఖీ లో ప్రిసైడింగ్ అధికారి గా డి డబ్ల్యూ యం ఏ పి డి వెంకటరత్నం ,ఏపిడి మధుబాబు.యం డి ఓ ఆదినారాయణ.అబుడ్స్ మెన్ శ్రీరాములు.ఏ పి ఓ మురళి.సోషియల్ ఆడిట్ సిబ్బంది మరియు ఉపాధి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సమీక్షలో మదనపల్లె నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

సమావేశంలో పాల్గొన్న నాయకులు

మంత్రి నారాలోకేష్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో మదనపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబుతో సీనియర్ నాయకులు ఆర్‌జె.వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గంలో గత సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమికి కారణాలను మంత్రి అడిగి తెలుసుకొన్నారు. నాయకులు అందరూ ఐక్యంగా ఉంటూ కార్యకర్తలతో కలసి ఉండి వచ్చే స్థానిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో టిడిపి గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి పఠాన్ ఖాదన్‌ఖాన్, రాటకొండ మధుబాబు, మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మెన్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల ఫీజు చెల్లింపుకు తత్కాల్ గడువు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించని విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. తత్కాల్ విధానంలో ఫీజు చెల్లింపు గడువును పొడిగించినట్లు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె. శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1000ల ఫీజు తో ఈ నెల 12 వరకు అవకాశం ఉందన్నారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా ఎన్ఆర్, ఫీజుల సమర్పణ కూడా ఇదే గడువులో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించబోమన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్ అయి మాత్రమే పరీక్షా ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు.

డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

నందలూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య సేవల అమలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. హాజరు రిజిస్టర్, ఫార్మసీ గది, ల్యాబ్, కన్సల్టేషన్ రూమ్‌లను పరిశీలించి సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా సిబ్బందికి సూచనలు చేశారు. తదనంతరం నాగిరెడ్డిపల్లె-1 సచివాలయ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనుకవైపు చెరువు కట్టపై నివసించే ప్రజలకు డ్రైడే-డ్రై డే కార్యక్రమంలో భాగంగా కీటకజనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధుల వ్యాప్తి, నివారణ చర్యలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్, సీహెచ్ఓ వెంకట నారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బారాయుడు, సీనియర్ ఎంటమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, హెల్త్ సూపర్వైజర్లు రాఘవ, సునీల్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శక్తియాప్‌పై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మహిళలు శక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం సభ్యులు దశరథ సురేఖ పేర్కొన్నారు శుక్రవారం చింత కుంట వాండ్లపల్లి గ్రామంలో మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు అవగాహన కల్పించాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకోవాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు దశరథ సురేఖ మహిళలు పాల్గొన్నారు.

కస్తూర్భా గాంధీ బాలికల కళాశాల వార్షికోత్సవం

చిన్నమండెం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల కళాశాల నందు శుక్రవారం జరిగిన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత

మత్తు పదార్థాలు సేవించడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం

పీలేరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు పరీక్షలతోనే క్యాన్సర్ వ్యాధి నుండి మనకు రక్షణ అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా డి. ఎమ్. హెచ్. ఓ. అదేశాల మేరకు మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ రెసిడెన్సీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అంజలీ దేవి, వైస్ ప్రిన్సిపాల్ గులాబ్జాన్‌ల అధ్యక్షతన క్యాన్సర్‌పై అవగాహనా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ విద్యార్థులకు కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి గల కారణాలు సంక్లిష్టమైన జన్యు ఉత్పరివర్తనాలు, పొగాకు, గూట్కా, మద్యపానం సేవించడం వల్ల, కొన్నిరకాల వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల, వాతావరణం కలుషితం వల్ల, జీవనశైలి ఆహారపు అలవాట్ల వల్ల, అని అన్నారు.క్యాన్సర్ రావడానికి ముందు మన శరీరంలో వచ్చే మార్పులను మనం తొలి దశ లోనే గుర్తించి సకాలంలో వైద్యులను సప్రదించినచో మొదటి, రెండు దశలలో క్యాన్సర్‌ను జయించి ఆయుస్సును పెంచుకోవచ్చని అన్నారు. శరీరంలో క్యాన్సర్ కు వచ్చు ముందస్తు సాంకేతాలు దీర్ఘకాలం మానని పుండ్లు,, ఆకస్మికంగా బరువు తగ్గిపోవడం, దీర్ఘకాలం మలబద్ధకం, దగ్గినా, తుమ్మినా రక్తం పడటం, మల, ముత్రాలలో రక్తం కనపడటం వంటి లక్షణాలు. ఈ సంవత్సరము ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క తీమ్ "ప్రత్యేమైన విలక్షణ మైన అంశం తో అందరూ సంఘాటీతం కావడం "ప్రతీ సంవత్సరము మన రాష్ట్రములో కొత్తగా ముప్పైఐదు వేల కేసులు నమోదు అవుతున్నాయి. క్యాన్సర్ నివారణకు అడ్డుకట్ట దానిపై అవగాహన పెంచుకోవడమే. అందుకే నిర్దిష్టమైన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్స్ తినకుండుట, యోగ, ధ్యానం, ఆసనాలు, ఉప్పు, కారం, నూనె, చక్కర వాడకం వీలైనంత వరకు తగ్గించడం,మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం,, సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే నినాదాలు చేస్తూ ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేయించారు. క్యాన్సర్ అవగాహనా కరపత్రాలను ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ. సాయిరాబాను, ఏ. ఎన్. ఎమ్. రమాదేవి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పంట పొలాలలో నానో డిఏపి బాగా పని చేస్తుంది

మైదుకూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:

కోరమాండల్ వారి సహకారంతో మండలంలోని ఒనిపెంట రైతు సంగం ఆదర్యంలో నానో డిఏపిపై రైతులకు ఉపయోగాలపై సదస్సు ఏర్పాటు ఏర్పాటుచేసి వివరించడం జరిగింది. రైతు సదస్సులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నరసిరెడ్డి,నానో (బిడియం) స్వరూప్ పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి నరసింహ రెడ్డి మాట్లాడుతూ నానో డిఏపి రైతులకు వ్యవసాయ భూమిలో సజ్జ, మొక్కజొన్న, మిరప అని పంటలకు చాలా మేలు చేస్తుందని చాలా ఉపయోగకరంగా పంటకు పనిచేస్తుందని వ్యవసాయ రైతులకు తెలియజేశారు. రైతులను ఉద్దేశించి స్వరూప్ మాట్లాడుతూ వ్యవసాయ పైన స్ప్రే, డ్రిప్ ద్వారా అని పంటలకు ఉపయోగకరంగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, వెంకటప్రసాద్, బాలనరసింహారెడ్డి, లెక్కలవారిపల్లె, ఒనిపెంట, ఓబులాపురం, పప్పనపల్లె, మిట్టమానుపల్లె, తిపిరెడ్డిపల్లె గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

తప్పిపోయిన గోశాల ఆవులు రికవరీ

- సీఐ లింగప్పకు హిందూ సంఘాల అభినందనలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాహ్మణి గోశాల నుంచి తప్పిపోయిన ఆవుల విషయంలో బద్వేలు పోలీసులు వెంటనే స్పందించి ఐదు గోవులను రికవరీ చేయడం జరిగింది. ఈ మేరకు ఈరోజు ఉదయం బద్వేలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందగానే సీఐ లింగప్ప నేతృత్వంలో పోలీసు సిబ్బంది దర్యాప్తు ప్రారంభించి వేగంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు విశ్వహిందూ పరిషత్‌తో పాటు వివిధ హిందూ సంఘాల నాయకులు బద్వేలు సీఐ లింగప్పని కలిసి అభినందనలు తెలియజేశారు. మిగిలిన రెండు ఆవులను కూడా త్వరలోనే రికవరీ చేస్తామని సీఐ లింగప్ప హామీ ఇచ్చారు. అదేవిధంగా గోవులను చంపి మాంసం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని అతిక్రమించినట్లయితే రెండు లక్షల రూపాయల వరకు పెనాల్టీ విధించి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సంబంధిత వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమైక్య వేదిక కన్వీనర్ రామకోటి రాజు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు పెరుగు వెంకటయ్య, మండల అధ్యక్షులు పెద్ది సుధాకర్, జిల్లా కార్యదర్శి పత్తిపాటి నరసింహులు, మురళి, ఆర్ఎస్ఎస్ నాయకులు అక్కి రాజశేఖర్ రెడ్డి, తోట రాము, అక్కి సంజీవరెడ్డి, గజ్జల నందయ్య, చలమల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కుంకుమార్చన



కుంకుమార్చన సేవలందుకొంటున్న అమ్మవారు

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

విశ్వావసునామ సంవత్సరే మాఘమాసే కృష్ణపక్షే...అంటూ బోయకొండ గంగమ్మ నామస్మరణతో ఆలయం మార్మోగింది. శక్తిస్వరూపిణీ గంగమ్మ ఆలయంలో 3రోజులుగా జరుగుతున్న లక్షకుంకుమార్చన శుక్రవారంతో ముగిసింది. గంగమ్మకు ప్రీతిపాత్రమైన కుంకుమార్చనలో దాదాపు 500మంది దంపతులు ఉభయదారులుగా పాల్గొన్నట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో ఉదయాన్నే వేదపండితులు, అర్చకులచే గంగమ్మకు విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో అమ్మవారిని అభిషేకించినంతరం వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. డార్మింటరీ భవనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతం నందు దంపతులచే వేద పండితుడు గోవర్ధనశర్మ ఆధ్వర్యంలలో కుంకుమార్చనను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులందరికీ ఉచిత భోజన వసతి కల్పించారు. ఆలయ అధికార, సిబ్బంది, అర్చకులు సేవలందించారు.

చట్టాలపై అవగాహనతోపాటు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి

రామసముద్రం, ఫిబ్రవరి 6ప్రభాతవార్త

ఎస్పీ దిరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, రామసముద్రం మండలం లోని చెంబకూరు జడ్పీ స్కూల్ నందు శుక్రవారం మదనపల్లి రూరల్ సీఐ రవి నాయక్, సిబ్బంది, మదనపల్లి శక్తి టీం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యంగా టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, వాటికి సంబంధించిన కేస్ స్టడీస్,పోక్సో చట్టంపై పూర్తి వివరణ కల్పించారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని పెంపొందించుకోవాలని,మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయకుండా బాధ్యతా యుతంగా నడుచుకోవాలని, చిన్నచిన్న విషయాలకు గొడవలు పడకుండా సహనంతో వ్యవహరించాలని అన్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలు మరియు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల పిల్లల జీవితాలకు కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా, మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సహాయ నెంబర్లు 1930, 112, 1098 గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఏఎస్ఐ హిమాచలపతి, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్, సురేంద్ర, మదనపల్లి శక్తి టీం, మునికుమార్ నాయక్, మణికంఠ, శశి కళ, వీణకుమారి, మహిళా పోలీస్ చందన, ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

ఇంటిపన్నులు సకాలంలో చెల్లించాలి

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

ఇంటిపన్నుదారులు ప్రతి ఒక్కరూ సకాలంలో చెల్లించి పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని డిప్యూటి ఎంపిడిఓ బాలరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ముష్టూరు, దిగువపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 13తేదిలోపు ఇంటిపన్ను బకాయిదారులు చెల్లించాలని తెలిపారు. గ్రామ పంచాయితీలోని పోర్టల్, క్యూఆర్ ద్వారా చెల్లింపులు చేసి ఆన్‌లైన్ రసీదులను పొందాన్నారు. పంచాయితీ అభివృద్ధి అధికారి, గ్రీన్ అంబాసిడర్ల సిఆర్‌పి సమన్వయంతో ఉదయాన్నే ఇంటింటికి వెళ్ళి తడి, పొడి చెత్తలను తీసుకెలుతారన్నారు. మొబైల్స్‌కు చేత్త సేకరణకు వస్తున్నారా లేదా తనిఖీలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, డిప్యూటి ఎంపిడిఓ, పిడిఓలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న బాలరాజు

ప్రత్యేక అవసరాల పిల్లలకు కళా ఉత్సవం

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చరల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన దివ్యాంగ విద్యార్థులు తమలోని దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ నన్నే అనురాధ, జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ కొన్నిపాటి జనార్దన్ పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, జానపద మరియు పాశ్చాత్య నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు వేసిన రకరకాల వేషధారణలు, మేకప్ మరియు అలంకరణలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ ప్రతిభకు కాదని నిరూపించిన విద్యార్థులను అభినందించారు. ఇటువంటి పోటీలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, సహిత విద్య రిసోర్స్ పర్సన్స్, సెక్టోరల్ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు

రాజంపేట,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ కార్యక్రమాన్ని మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని కెనరా బ్యాంక్ ఆర్ఎస్ ఇటిఐ డైరెక్టర్ ఆరిఫ్, ఆంధ్రప్రదేశ్ న్యాయ వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నేత తోట శ్రీనివాస్ ధీరజ్ కోరారు. కడప నగర శివార్లలో ఉన్న కెనరా బ్యాంక్ ఆర్ఎస్ ఇటిఐ కేంద్రంలో కుటుంబ శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ధీరజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరిఫ్ మాట్లాడుతూ అందరూ ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని మీ జీవితాలని చక్కదిద్దుకోవడమే కాకుండా ఇంకొక పదిమందికి ఈ ట్రైనింగ్ కార్యక్రమాల గురించి తెలియజేయాలని కోరారు. అనంతరం ధీరజ్ మాట్లాడుతూ ఈ ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద ఇచ్చే సబ్సిడీ రుణాలను అందరూ ఉపయోగించుకొని, ముఖ్యంగా మహిళలు ఎక్కువ శాతం వీటి సహకారం తీసుకుని తమ తమ జీవితాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ యొక్క శిక్షణ కార్యక్రమాల గురించి ఆవేర్నెస్ ప్రోగ్రాములను కండక్ట్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆరిఫ్‌తో పాటు ఆర్ఎస్ఇటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

రాయచోటి టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని రాయచోటి ఎమ్మార్వో నరసింహ కుమార్ అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాలలో ఈనెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 5 రోజులపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నిర్వహించిన ద్వితీయ సోపాన్ శిక్షణ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. స్కౌట్ లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుందన్నారు. నిజ జీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, గ్రామాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సమయంలో స్వచ్ఛందంగా సేవలందించడం, మంచి అలవాట్ల గురించి ఈ శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు 5 రోజులపాటు స్కౌట్ లో చేరడం వల్ల శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. శిక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు చినబాబు, జాఫర్ సాదిక్, ఈశ్వరయ్య, నితిన్ రెడ్డి, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, ధనలక్ష్మి, సాయి కిరణ్ కుమారి, మంజు ప్రవీణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భం సమయంలో తల్లికి బిడ్డకు అదనపు ఆహారం అవసరం

సుండుపల్లె, ఫిబ్రవరి 06,ప్రభాతవార్త :

గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య కమిటీ సమావేశం గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య కమిటీ సమావేశం రాయవరం పిహెచ్‌సి పరిధిలోని అంగన్వాడీ సెంటర్ నందు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఇది ప్రతి నెల మొదటి శుక్రవారం జరుగుతుంది. ఈ సమావేశం నందు గ్రామంలో ఉండే ప్రజలకు మరియు గర్భవతులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భవతి 3 నెలలలో నమోదు చేసుకోవాలని, వెంటనే 2 డోసుల గర్భ వాయువు రెండు టీకాలు వేసుకోవాలని,ప్రతి గర్భవతి 180 ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగాలని, ప్రతి గర్భవతి 4 వైద్య పరీక్షలు చేయించుకోవాలని,గర్భం సమయంలో తల్లికి బిడ్డకు అదనపుఆహారం అవసరం కాబట్టి తప్పనిసరిగా పాలు గుడ్లు ఆకు కూరలు,తీసుకోవాలి. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాస్పిటల్ నందు డెలివరీ కావలెను. ప్రతి శుక్రవారం డ్రై డేపాటించాలి నీటి పత్రాలు సుబ్రపరుచుకొని అరపెట్టుకొని నీరు నిలువ ఉంచుకోవాలి, నీటి పాత్ర లపై మూతలు పెట్టుకోవాలి, నీటి లో లార్వా పెరగదు. కావున దోమలు తయారుకావు. ఇంటి పరిసరాల నందు నీరు నిలువ లేకుండా చూసుకోవలెను. ఈ ప్రోగ్రాము నందు mpheo వీర నారాయణ సిహెచ్ఒ సుకన్య, ఎఎన్ఎం రమాదేవి, అంగన్వాడీ టీచర్ ఆశాలు పాల్గొన్నారు.

సిమెంట్ కర్మాగారం పర్యటనకు విద్యార్థులు

రాజుపాళెం, ఫిబ్రవరి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గాదెగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం జువారి సిమెంట్ కర్మాగారంనకు ప్రత్యక్ష పరిశీలన పర్యటన ప్రధానోపాధ్యాయులు డివిఎస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈ పర్యటనకు పాఠశాల విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు, ఈ వాహనాలను పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు భారత ప్రమాణాల సంస్థ అధికారి కృష్ణ వీర వర్మ పర్యవేక్షణలో సిమెంట్ కర్మాగారంను ప్రత్యక్షంగా పరిశీలించారు. సిమెంట్ కర్మాగారంలో అత్యాధునిక యంత్రాలతో వివిధ దశలలో సిమెంట్ తయారు విధానము, నాణ్యత ప్రమాణాలు, కర్మాగారం నిర్వాహణలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టే చర్యలు విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ పర్యటనతో విద్యార్థుల్లో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి మేధో వికాసం, విజ్ఞానం ఎంతగానో దోహద పడుతుందని వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, నాణ్యత సాంకేతిక నిపుణులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

కలికిరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్వర్ణోదయ వృద్ధాశ్రమంలో శుక్రవారం జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా.శివప్రతాప్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా నెల వారీగా ఆరోగ్య పరీక్షలు మరియు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే మానసికంగా ఆరోగ్యవంతంగా జీవనాన్ని గడపాలని మంచి ఆహారపు అలవాట్లను ఏర్పరచుకోవాలని తెలిపారు. స్వర్ణోధయ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో మొత్తం 56 మంది వృద్ధులకు పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా.శశధర్, ఎంఎస్ జనరల్, డా.ఆశాలత, గైనకాలజిస్ట్, మేడికుర్తి మెడికల్ ఆఫీసర్ డా.లక్ష్మీ ప్రసన్న, మురళీ, ఫిజియోథెరపిస్ట్ మరియు సూపర్‌వైజర్, సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంఎస్, ఏఎన్‌హెచ్ఏఎస్ తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడు అరెస్ట్

- రూ.1810 నగదు స్వాధీనం

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మండలం మమ్ముసిద్దుపల్లి గ్రామానికి చెందిన కుమార్‌రెడ్డి మట్కా రాస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి రూ.1810 నగదుతో పాటు మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగిందని పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. ఎవరైనా మట్కా సెంటర్లు నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధే విద్యాంజలి కార్యక్రమం..

సుండుపల్లె, ఫిబ్రవరి 06,ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధికి పాటుపడే అద్భుత కార్యక్రమమే విద్యాంజలి కార్యక్రమం. డిప్యూటీ డిఇఓ నాగయ్య మండలం లో జరుగుతున్న సమావేశాన్ని వారు ఆకస్మికంగా సందర్శించడమైనది. దాతలు విద్యాంజలి పోస్టల్ లో స్వచ్ఛందంగా నమోదు చేసుకొని పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం స్వచ్ఛంద సంస్థలను దాతలను గుర్తించి గుర్తించి ప్రధానోపాధ్యాయుల ద్వారా వారికి అవగాహన కలిగించి పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి వారి సహకారం తీసుకోవాలని వారు కోరారు ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు విద్య వ్యవస్థలో పిల్లల హాలీ స్టిక్ డెవలప్మెంట్ మరియు పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ఈ కార్యక్రమము చాలా మంచిగా పని చేస్తుందని ఒక మంచి ప్లాట్ఫారంగా ఉపయోగపడుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వాలంటీర్స్ ను గుర్తించడం వాలంటీర్స్ కు ఒక ప్రోత్సాహంగా బహుమతి కూడా సర్టిఫికెట్ జనరేట్ అవ్వడం అత్యనాశత అభివృద్ధికి ఈ కార్యక్రమం వితౌతికంగా ఉపయోగపడుతుంది వారు చెప్పారు. దేశంలో పేరు మోసిన కంపెనీల నుండి మనకి ఆర్థిక సహాయం అందుతుందని వారు తెలియజేశారు విద్యావ్యవస్థలో గుణాత్మకమైన మార్పులు రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఆర్పి చంద్రశేఖర్ ,షాహిపీర్, ఎంఈఓ 1 వెంకటేష్ నాయక్ ,రవీందర్ నాయక్ ,గుడ్ నైబర్ స్వచ్ఛంద సంస్థల కార్యనిర్వాహకులు ఎస్ ఎంసి సభ్యులు హాజరయ్యారు.

విద్యాంజలిలో ప్రతి పాఠశాల నమోదు చేయాలి

కురబలకోట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమంలో ప్రతి పాఠశాల తప్పనిసరిగా నమోదు కావాలి అని మండల విద్యా శాఖ అధికారులు శ్రీ ద్వారకనాథ్ మరియు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కురబలకోట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాంజలిపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మండలములోని ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లు మరియు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు. ఎంఈఓ శ్రీ ద్వారకనాథ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తప్పనిసరిగా తమ పాఠశాలను విద్యాంజలి యాప్‌లో నమోదు చేసుకొని తమ పాఠశాలకు అవసరమైన టువంటి అవసరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి నోడల్ అధికారిగా ఉన్న మండల విద్యా శాఖ అధికారి.2 శ్రీనివాసులు మాట్లాడుతూ, పాఠశాలలకు అవసరమైన వంద కు పైగా సేవలను విద్యాంజలి వెబ్‌సైట్‌లో ప్రధానో